# ప్రేమ.. కరుణే పండుగ పరమార్థం : సీపీ సాయి చైతన్య



**నిజామాబాద్, డిసెంబర్ 24(డీడీ9 వార్త) :** లోకరక్షకుడు యేసుక్రీస్తు జన్మదినం 'క్రిస్మస్' పండుగను పురస్కరించుకుని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తన హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. మనుషుల మధ్య సోదరభావం పెరగాలి సమాజంలో ఉన్న ఈర్ష్య, ద్వేషం, అసూయ వంటి చీకట్లను పారద్రోలి, 'ప్రేమ' అనే దివ్వెను వెలిగించాలని సీపీ కోరారు. ఆ ప్రేమతో పదిమందికి వెలుగునిచ్చేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని సూచించారు. ఈ సంవత్సర కాలమంతా ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి నిండు ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ప్రజలే పోలీసుల స్నేహితులు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు, పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ స్నేహపూర్వకంగా మెలగాలని సీపీ పిలుపునిచ్చారు. మతసామరస్యంతో, సోదర భావంతో పండుగను జరుపుకోవాలని, పోలీసు శాఖ ఎల్లవేళలా ప్రజల రక్షణకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. పరస్పర సహకారంతో ప్రశాంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఆయన కోరారు.

# ఖానాపూర్‌లో రైస్ మిల్లును తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్, డిసెంబర్ 24(డీడీ9 వార్త) :** నిజామాబాద్ నగర శివారు ఖానాపూర్‌లో కొనసాగుతున్న కేసీపీ న్యూట్రిషన్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ వినయ్ క ృషా?రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మిల్లులో పోషకాలతో కూడిన ఫోర్టి ఫైడ్ కెర్నెల్ రైస్ ఉత్పత్తి అవుతున్న తీరును ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న సన్నబియ్యంలో పోషక విలువలను పెంచేందుకు ఈ ఫోర్టి ఫైడ్ రైస్‌ను నిరీ?త పరిమాణంలో కలుపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బియ్యం తయారీలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? నాణ్యతా ప్రమాణాలు ఎలా ఉన్నాయనే అంశాలను కలెక్టర్ నిశితంగా తనిఖీ చేశారు. అనంతరం మిల్లు నిర్వాహకుడు కాపర్తి శ్రావణ్ నుంచి తయారీ ప్రక్రియకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇది నేరుగా ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశమని, బియ్యంలో తగిన పరిమాణంలో పోషకాలు ఉండేలా ప్రతి దశలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యత విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సివిల్ సప్లై డీఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పాలకవర్గాలకు చట్టంపై అవగాహన కల్పించాలి



**నిజామాబాద్, డిసెంబర్ 24(డీడీ9 వార్త) :** గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలతో సమన్వయం చేసుకుంటూ అభివ ృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం భీంగల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ .. అధికారులకు, ప్రజాప్రతినిధులకు మధ్య సత్సంబంధాలు ఉన్నప్పుడే గ్రామాల సర్వతోముఖాభివ ృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన సర్పంచులు, వార్డు సభ్యులకు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కార్యదర్శులను ఆదేశించారు. చట్టపరమైన నిబంధనలు వివరిస్తూనే, గ్రామాభివ ృద్ధికి వారు రూపొందించిన ప్రణాళికలను అమలు చేయడంలో చొరవ చూపాలని చెప్పారు. పల్లెల ప్రగతికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అత్యవసర సేవల్లో నిర్లక్ష్యం వద్దు : ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్



**బోధన్, నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 24(డీడీ9 వార్త) :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అండగా నిలిచే 108 అత్యవసర సేవల నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ (ఈఎంఈ స్వరాజ్) సూచించారు. పొతంగల్ గ్రామంలో సేవలందిస్తున్న 108 అంబులెన్స్‌ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనంలోని సౌకర్యాలను, వైద్య పరికరాల పనితీరును స్వయంగా పరిశీలించారు. అంబులెన్స్‌లో ఉన్న అత్యవసర మందుల నిల్వలను తనిఖీ చేసిన ఆయన, గడువు ముగిసిన ఔషధాలు ఏవైనా ఉన్నాయేమోనని క్షుణ?ంగా తనిఖీ చేశారు. వాహనంలో ఎల్లప్పుడూ అవసరమైన మందులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రికి తరలించే క్రమంలో సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించాలని పేర్కొన్నారు. పరికరాలు మొరాయించకుండా ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని, ప్రజలకు మెరుగైన సేవలందించడంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. అంబులెన్స్ ద్వారా అందుతున్న సేవలపై సంత ృప్తి వ్యక్తం చేస్తూనే, మరింత అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

# బీసీల ఆత్మగౌరవ పతాక.. సావిత్రీబాయి పూలే : పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

- ఘనంగా సావిత్రీబాయి పూలే విగ్రహావిష్కరణ
- 42 శాతం రిజర్వేషన్ల సాధనే కాంగ్రెస్ ధ్యేయం
- బీసీలు ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం





**నిజామాబాద్, డిసెంబర్ 24(డీడీ9 వార్త) :** తెలంగాణ గడ్డపై బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం వర్ధిల్లుతోందని, బీసీలంతా ఐక్యంగా ఉన్నప్పుడే అధికారాన్ని శాసించగలరని పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్ ఆధ్వర్యంలో వినాయక్ నగర్‌లో ఏర్పాటు చేసిన సావిత్రీబాయి పూలే విగ్రహాన్ని ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రాత్మక ఘట్టానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.... "దేశంలో మహిళా విద్యకు ఊపిరి పోసిన సావిత్రీబాయి పూలే త్యాగం చిరస్మరణీయం. జనవరి 3న ఆమె జయంతిని ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తాం. గతంలో దొరల గడిలా ఉన్న ప్రగతి భవన్‌ను 'మహాత్మా జ్యోతిబాపూలే భవన్'గా మార్చి సామాన్యులకు చేరువ చేశాం. ఇది బీసీల విజయానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నినాదం మేరకు 'ఎవరి వాటా వారికే' దక్కాలని, అందుకే దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కులగణన చేపట్టి 56 శాతం బీసీ జనాభా ఉన్నట్లు శాస్త్రీయంగా నిరూపించామన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లును అడ్డుకుంటూ అన్యాయం చేస్తోందని విమర్శించారు. బీసీల హక్కుల కోసం పోరాడుతున్న జాజుల శ్రీనివాస్ గౌడ్ సూచనలను గౌరవిస్తూ, నామినేటెడ్ పోస్టుల్లోనూ బీసీలకు సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. సామాజిక చైతన్యం వల్ల సర్పంచ్ ఎన్నికల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఏకంగా 86 శాతం స్థానాల్లో గెలిచి ఐక్యతను చాటారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే జోరు కొనసాగాలని పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల ముసాయిదా కామారెడ్డిలో తన నివాసంలోనే రూపుదిద్దుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. బీసీల చైతన్యానికి నిజామాబాద్ జిల్లా చుక్కాని లాంటిదని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో బీజేపీ పూర్తి మద్దతు తెలిపిందని, కేంద్రం కూడా బీసీలకు ఎప్పుడూ సానుకూలంగానే ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం బీసీ నేత జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. సావిత్రీబాయి పూలే చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేలా పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. 42 శాతం రిజర్వేషన్ల కోసం సీఎం నేత ృత్వంలో అఖిలపక్షం ఢిల్లీకి వెళ్లాలని కోరారు. బడ్జెట్‌లో నిధులు, నామినేటెడ్ పదవులు, కాంట్రాక్టుల్లోనూ బీసీలకు 42 శాతం కోటా ఇవ్వాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, డీసీసీ అధ్యక్షుడు నగేష్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణు, బీసీ నేతలు ఆకుల లలిత, నరాల రత్నాకర్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతిలో అలసత్వం వహిస్తే వేటే : ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

- పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలి
- మార్చి నాటికి వంద శాతం పన్నులు వసూలు కావాలి






**బోధన్, నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 24(డీడీ9 వార్త) :** గ్రామాల సర్వతోముఖాభివ ృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలక భూమిక పోషించాలని, విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం బోధన్ పట్టణంలోని లయన్స్ భవన్ లో నియోజకవర్గ స్థాయి పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కార్యదర్శుల బాధ్యతలు, పన్నుల వసూళ్లపై దిశానిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీల ఆర్థిక స్వావలంబనపై సుదర్శన్ రెడ్డి ప్రత్యేకంగా ద ృష్టి సారించారు. మార్చి నెలాఖరు నాటికి నూటికి నూరు శాతం పన్నులు వసూలు చేయాలని లక్ష్యంగా విధించారు. చాలా కాలంగా పన్నులు చెల్లించని వారికి తక్షణమే నోటీసులు జారీ చేయాలి. వసూళ్లలో వెనుకబడిన కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని డీపీఓను ఆదేశించారు. నిధులు ఉంటేనే మౌలిక సదుపాయాల కల్పన సాధ్యమవుతుందని ఆయన గుర్తు చేశారు. ఒకే చోట సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న కార్యదర్శులకు స్థానచలనం కల్పించాలని అధికారులను ఆదేశించారు. పారదర్శకంగా బదిలీలు చేపట్టాలని, పనితీరు సక్రమంగా లేని వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి పల్లెలోనూ స్పష్టమైన మార్పు కనిపించాలని, వీధి దీపాలు, మురుగు కాల్వల శుభ్రత, తాగునీటి సరఫరా వంటి కనీస వసతులపై కార్యదర్శులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడంతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణ కు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. గైర్హాజరైతే ఉపేక్షించం : జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ క ృషా?రెడ్డి మాట్లాడుతూ.. సమీక్షా సమావేశానికి ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైన కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పన్ను వసూళ్ల పురోగతిని తాను స్వయంగా పర్యవేక్షిస్తానని, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, డీఎల్పీఓ నాగరాజు, ఎంపీడీఓలు, పాల్గొన్నారు.

# హక్కుల ఉద్యమ నేత మాధవరావు స్మారక సభను జయప్రదం చేయండి



**బోధన్, నిజామాబాద్ జిల్లా, డిసెంబర్ 24(డీడీ9 వార్త) :** మానవ హక్కుల వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ నెల 28న ఆదివారం ఉదయం 11 గంటలకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్టలో గల మాధవరావు నివాసం వద్ద నిర్వహించే స్మారకోపన్యాస సభను విజయవంతం చేయాలని హెచ్‌ఆర్‌ఎఫ్ జిల్లా ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, న్యాయవాదులు కోరారు. బుధవారం బోధన్ పట్టణంలోని పీఆర్‌టీయూ భవన్‌లో మాధవరావు స్మారకోపన్యాస సభ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక జిల్లా ప్రతినిధి, న్యాయవాది జి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. గొర్రెపాటి మాధవరావు నాలుగు దశాబ్దాలకు పైగా హక్కుల ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి అణగారిన వర్గాల, పేద ప్రజల హక్కుల కోసం గొంతుకై నిలిచారని పేర్కొన్నారు. ఎన్నో ఎన్‌కౌంటర్లు, లాకప్ డెత్‌లను పరిశీలించి, అవి చట్ట వ్యతిరేకమని విశ్లేషించి, కోర్టుల్లో సవాలు చేస్తూ మ ృతుల కుటుంబాల పక్షాన అలుపెరగని న్యాయ పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆయా కేసుల్లో మ ృతుల కుటుంబాలకు పరిహారం ఇప్పించేలా చారిత్రాత్మక తీర్పులు రాబట్టారని తెలిపారు. ప్రజాస్వామిక, రాజ్యాంగ బద్ధ హక్కుల రక్షణ అంశాలపై తన రచనలు, చర్చల ద్వారా ప్రజలను చైతన్యపరిచేందుకు తుది శ్వాస వరకు క ృషి చేశారని వివరించారు. జిల్లాలో జరిగిన అనేక ప్రజాస్వామ్య ఆకాంక్ష ఉద్యమాలతో ఆయనకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. ఈ నెల 28న జరిగే స్మారకోపన్యాస సభకు నల్సార్ న్యాయశాస్త్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీక ృష? దేవరావు, హెచ్‌ఆర్‌ఎఫ్ ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యులు జీవన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. వక్తలుగా తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ఎం. రాజేందర్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ట్రస్ట్ ప్రతినిధి ఆకుల పాపయ్య, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ అధ్యక్షులు ఆకుల రమేష్, వివిధ జిల్లాల ప్రతినిధులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ సభకు ప్రజాస్వామికవాదులు, మేధావులు, ప్రజాసంఘాలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సిహెచ్ హన్మంతరావు, సీనియర్ మాజీ కౌన్సిలర్ పరుచూరి మురళి క ృష?, జిల్లా మహిళా సాధికారత కో-ఆర్డినేటర్ పిట్ల స్వప్న, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు పుట్ట లక్ష్మీ, విద్యావేత్త నాగళ్ల హన్మంతరావు, హెచ్‌ఆర్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గడ్డం గంగులు, ప్రతినిధులు అరుణ్ కుమార్, సురేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రతినిధి సొంపూర్ పోచిరాం, బీడీఎల్‌ఎఫ్ డివిజన్ కార్యదర్శి దాల్ మల్కా పోశెట్టి, పీడీఎస్‌యూ, ఏఐబీఎస్ జిల్లా అధ్యక్షులు గౌతమ్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

